

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 31 | డిసెంబర్ | 2025 | పేజీలు : 18




# నయా జోష్

న్యూ ఇయర్ వేడుకలకు సిద్ధమైన ఉమ్మడి జిల్లా

అకట్టుకునేలా కేకులు సిద్ధం

కానుకలు, డైరీలు, క్యాలెండర్ల తో మార్కెట్లు కళకళ

పోలీసుల స్పెషల్ ఫోకస్

ప్రత్యేక బృందాలతో తనిఖీలు

హద్దు మీరితే చర్యలు తప్పవని హెచ్చరిక

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** 2025 కు వీడ్కోలు చెబుతూ 2026 కు స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు అంతా సిద్ధమయ్యారు.ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గేటెడ్ కమ్యూనిటి , అపార్ట్మెంట్ వాసులు ఉమ్మడి కుటుంబాలుగా కలిసి వేడుకలు నిర్వహిస్తుంటే రిసార్ట్స్, హోటళ్ల లో పాటలు , డ్యాన్సులతో యువత ఉర్రూతలూగనుంది. పట్టణంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిరుచులకు తగ్గట్టుగా ఆయా

మిగతా 2లో..

## ప్రకటనలు అలా...
# తిప్పలు ఇలా

యూరియా కోసం రైతుల బారులు

తెల్లవారుజాము నుంచి క్యూ లైన్

సూరిపల్లి లో రైతుల అవస్థలు

2 లో




సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచానికి తెలిసేలా
## వైభవంగా జాతర నిర్వహిస్తాం

యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలి

అధికారుల సమన్వయం తో జాతర విజయవంతం చేయాలి

వనదేవతలకు మొక్కులు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



8 లో

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ



2 లో

## జిల్లాలో పలువురు ఎస్ఐలు బదిలీలు

2 లో

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

6 లో




## తోడు కోసం జాడ వెతుకుతూ

మొన్న మగ పులి, నిన్న ఆడపులి

అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో ఆడపులి అడుగులు

4లో..



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ముక్కోటి (వైకుంఠ ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ బట్టల బజార్లోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండా లని, రాష్ట్రం సమిష్టిగా అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు .సకల జనులకు శుభం జరగాలని ఆకాంక్షించారు. దైవారాధన మానసిక ప్రశాంతతను ప్రసాదిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు.

## నయా జోష్

మొదటి పేజీ తరువాయి..

బేకరీలు, స్వీట్ దుకాణ నిర్వహకులు ఆకట్టుకునేలా కేకులు సిద్ధం చేసే పనిలో ఉన్నారు.ప్రతి ఏడాది డిసెంబర్ 31 తేది వచ్చిందంటే చాలు వినియోగదారులను ఆకర్షించేందుకు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు ఆఫర్లు పెడుతున్నాయి. ఫ్యామిలీ ఫ్యాక్ బిర్యానీ, తీసుకుంటే ఆఫ్ లీటర్ కూల్ డ్రింక్, విత్ డోర్ డెలివరీ చేయబడునంటూ అంటు ఆఫర్లు పెట్టి ప్రజలను ఆకర్శిస్తున్నారు. నయా సాల్ రానున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో నయా జోష్ కనిపిస్తోంది.

### పోలీసుల స్పెషల్ ఫోకస్...


నూతన సంవత్సర వేడుకల నిర్వహణ పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించడానికి పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్ నిర్వహించనున్నారు. నిబంధనలు అతిక్రమించి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా డిసెంబర్ 31 రాత్రి జరిగే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ప్రధాన రోడ్లతో పాటు గ్రామాల రోడ్ల లో డ్రంకెన్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. హద్దు మీరితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# ప్రకటనలు అలా... తిప్పలు ఇలా



నెక్కొండ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): యూరియా నిల్వలు రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం అధికార యంత్రాంగం ,ప్రకటనలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. రైతులు సాగు చేసిన పంట విస్తీర్ణాలకు అనుగుణంగా యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారులు ఓవైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా రైతులు మాత్రం యూరియా వస్తాల కోసం నానా అగచాట్లు పడుతున్నారు. అధికార యంత్రాంగం ప్రెస్ మీట్ పెట్టి యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని పదే పదే కోరుతున్న రైతుల్లో విశ్వాసం ఒనగూరటం లేదు. గ్రామానికి వచ్చిన యూరియా ఎక్కడ అందుబాటులో ఉన్నవారు తీసుకుపోతారని రేయింబగళ్లు కాపలా కూర్చుంటున్నారు. నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామంలో మంగళవారం పవిత్రమైన ఏకాదశి పర్వదినాన సైతం రైతులు బారులు





తీరారు. ఒక్క బస్తా యూరియా కోసం సుమారు 6 గంటలపాటు వ్యయ ప్రయాసలకు గురయ్యారు. తెల్లవారుజాము నుంచే పిల్లలను వెంటబెట్టుకుని యూరియా పంపిణీ కేంద్రాలకు చేరుకున్నారు. తెల్లవారిన తర్వాత అధికారులు వచ్చి సంబంధిత యాప్లలో పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించి లైన్ లో యూరియా బస్తా తీసుకునేసరికి సుమారు 6 గంటల సమయం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. గజగజ వణికే చలిలోను ఆరుబయట క్యూ లైన్ లలో నిలబడి యూరియా బస్తాలు తీసుకొని ఇంటి ముఖం పట్టారు. రైతుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సరిపడా యూరియా కంపెనీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



పలిమెల డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలో తహసిల్దార్ అనిల్ ఆధ్వర్యం లో మంగళవారం రోజున పౌర హక్కుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవం లో భాగంగా పౌరులకు సమాజం లో హక్కులు, చట్టాలను, విధుల పై అవగాహన కల్పించారు అనంతరం స్థానిక ప్రజలు తమ తమ సమస్యలను వివరించడం తో సంబంధిత అధికారులు త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, అటవీశాఖ రేంజ్ డిప్యూటీ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓ లు మరియు పలిమేల పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐలు బదిలీలు

తాడ్వాయి డిసెంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ ఉత్తర్వులు జారీ చేశారు.డి సి ఆర్ బి ములుగు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కే జగదీష్ తాడ్వాయి ఎస్ఐ గా, తాడ్వాయిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ములు గు డి ఎస్ బి ఎస్సైగా బదిలీ అయ్యారు.పస్రా ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న కమలాకర్ నార్లాపూర్ మేడారం ఎస్ ఐ గా బదిలీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సి సి ఎస్ లో పని చెస్తున్న ఎస్ కే తాజొద్దిన్ పసర కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్, గ్రామస్థుల ఆర్థిక చేయూత



గణపురం రూరల్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: నగరంపల్లి గ్రామానికి చెందిన చిలువేరు కుమార్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ యాదవ్ ఆధ్వర్యంలో రూ.5 వేలు, గ్రామస్థుల రూ.12 వేలు మొత్తం 17 వేలను వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు సర్పంచ్ దంపతులకు కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇడబోయిన సంతోష్ యాదవ్, తొట్ల రాజ గొల్ల యాదవ్, శ్రీ పెల్లి రమణాచారి లు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి



గీసుగొండ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ప్రసిద్ధమైన ఊకల్ హవేలీలోని శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు.స్వామి దర్శనం కోసం ఉదయం నుండే భక్తులు పోటెత్తారు.నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీరంగనాథుడిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ గర్భగుడిలో శేష పాన్పుపై విష్ణుమూర్తి ప్రతిమను ప్రతిష్ఠించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు మాట్లాడుతూ ఆలయం గర్భగుడిలో నాగ సుబ్రహ్మణ్యా స్వామిని పువ్వులతో సుందరంగా అలంకరించామన్నారు.శేషనాగు పై రంగనాథ స్వామిగా విశేష అలంకరణలో దర్శనమిచ్చినట్లు తెలిపారు.వైకుంఠ ఏకాదశి (ముక్కోటి

## శ్రీరంగనాథుడిగా దర్శనమిచ్చిన నాగ సుబ్రహ్మణ్యుడు

## భక్తులతో పోటెత్తిన ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయం

ఏకాదశి)రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం చేసుకోవడం అత్యంత పుణ్యఫలం అని,సమస్త పాపాలు నశించి,మోక్షం లభిస్తుందని పేర్కొన్నారు.ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప అర్చకులు శ్రీహర్ష,ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్య ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

## వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్

తొర్రూరు డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ లుగా పోటీ చేసి గెలిచిన,వైశ్య, ప్రజాప్రతినిధులకు మంగళవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మండలంలోని సోమారం గ్రామసర్పంచ్ గా ఎన్నికైన కొమరవెల్లి లింగమూర్తి, చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చిదిరాల కృష్ణమూర్తి, వెంకటాపురం గ్రామ ఏడవ వార్డు మెంబర్గా ఎన్నికైన చకిలేల శోభన్ కుమార్ ల కు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ తదితరులు శాలువాలు కప్పి నూతన పెన్నులను బహుకరించి, శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మీరు ప్రజాసేవ చేయాలని గ్రామంలో అభివృద్ధి చేస్తూ మంచి నాయకులుగా గుర్తింపు పొందాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ గోపారపు రామా ఉపేందర్, వాసవి సీనియర్ సిటిజన్స్ కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ, ప్రతాపని వెంకటేశ్వర్లు, తాటికొండ సదాశివరావు, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు కొమరవెల్లి వెంకటేష్, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు దారం గాయత్రి మధు, దామేర సరేశ్ , చౌడవరపు.రాము,మహంకాళి.వెంకటేశ్వర్లు , చిదిరాల సంతోష్, తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను సన్మానించి ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆకాంక్షించారు.





# డీజే లకు అనుమతి లేదు

### చైనా మాంజ ఉపయోగించినా విక్రయించినా చర్యలు తప్పవు

### గణపురం ఎస్ఐ రేఖ అశోక్

గణపురం రూరల్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: 2026 రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా మండల వ్యాప్తంగా ఎవరైనా డీజే సౌండ్స్ పెట్టినా మద్యం తాగి వాహనాలు నడిపినా వారి పై చట్టరీత్యా చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. మంగళవారం గణపురం మండల పరిధిలోని డిజె సౌండ్ సిస్టం నిర్వాహకులను నూతన సంవత్సర సందర్భంగా డీజే సౌండ్ సిస్టం ను పెట్టకుండా ఉండేందుకు స్థానిక తహసీల్దార్ ముందు ఆరు నెలలకు రూ. లక్ష పూచికత్తుతో బైండోవర్ చేసినట్లు ఎస్ఐ



తెలిపారు. అదేవిధంగా సంక్రాంతి సందర్భంగా ఎవరైనా చైనా మాంజ ఉపయోగించినా విక్రయించినా షాపు యజమానుల పై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మండలంలో యూరియా కొరత ఉండదు

### రైతులు యూరియా ను సద్వినియోగం చేసుకోవాలి

### తొర్రూర్ తహశీల్దార్ జి. శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి రామ నరసయ్య

తొర్రూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉన్నాయని స్థానిక తహశీల్దార్ జి శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి రామ నరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఫెర్టిలైజర్ షాపులతోపాటు పిఎసిఎస్ సెంటర్లలో కూడా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని, రైతులకు కావలసిన మేరకు వారి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, వెంట తీసుకొని వెళ్లి యూరియా బస్తాలు తీసుకోవచ్చు అని వారు తెలిపారు. ఇక ముందు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల యాప్ పని చేయడం లేదని త్వరలోనే యాప్ అందుబాటులోకి వస్తుందని ప్రజలు యాప్ ద్వారానే బుక్ చేసుకుంటే ఏలాంటి ఇబ్బంది ఉండదని వారు సూచించారు. అదేవిధంగా యూరియా బస్తాలు ఎమ్మార్పీ నిర్ణీత ధరలకు కు మాత్రమే అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. తొర్రూర్ మండలానికి 100 టన్నుల యూరియా అవసరముందని ఉన్నత అధికారులకు విన్నవించడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించి ఇకముందు కూడా యూరియా కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలలో

# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### తొర్రూర్ ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్



తొర్రూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : నూతన సంవత్సర వేడుకలలో చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తొర్రూర్ ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఎలాంటి డీజేలకు అనుమతి లేదని కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీజే లు నిర్వహించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రహదారులపై ఎవరైనామద్యం సేవించి వాహనాలు నడిపిన డిసెంబర్ 31 జనవరి 1, తొర్రూరు ప్రాంతం అంతట డ్రంక్ అండ్ డ్రైవరు నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఎవరూ కూడా 31 డిసెంబర్ రాత్రి రోడ్లమీద కేకులు కట్ చేయడం గానీ బైకుల మీద ఓవర్ స్పీడ్ తో వెహికల్స్ నడపడం గాని చేయరాదన్నారు. ముఖ్యంగా మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్లపైన క్రాకర్స్ కాల్చడం వంటివి చేయరాదని పేర్కొన్నారు. డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదని ఎస్ఐ హితవు పలికారు. కావున అందరూ ఈ విషయాన్ని గమనించి యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్నిపణంగా పెట్టవద్దని తెలిపారు. అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని నిషేధించడం జరిగిందని. కావున చైనా మాంజా ఎవరు కూడా వినియోగించవద్దని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు

**జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. యూరియా ఎరువుల పంపిణీపై మంగళవారం సాయంత్రం ఒక్క ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలు, సహా ఇతర కేంద్రాలలో జిల్లాకు సరిపడా, యూరియా, ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కనీసం మూడు కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పంపిణీ కేంద్రాల వద్ద షామియానాలు, త్రాగునీరు, ఏర్పాటు చేస్తూ, ఉదయం 6.00 గంటల నుండే పంపిణీ ప్రారంభం అయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. రైతులకు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే విషయంలో ఇబ్బంది తలెత్తకుండా వ్యవసాయ, సహకార శాఖలతో పాటు ఇతర శాఖల సిబ్బందిని పంపిణీ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో యూరియా బుకింగ్ యాప్కు సంబంధించిన క్యూ.ఆర్ కోడ్ను స్పష్టంగా ప్రదర్శిస్తారని తెలిపారు. తద్వారా రైతులు సులభంగా యాప్ను డౌన్లోడ్ చేసుకొని బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్ళించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## తోడు కోసం జాడ వెతుకుతూ

ములుగు, డిసెంబర్30, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాను పెద్దపులుల సంచారం సమీప గ్రామాల ప్రజలను భయపెడుతున్నాయి. రెండు రోజుల క్రితం మగపులి రాగా తోడు కోసం నిన్న ఆడపులి దానిని వెతుక్కుంటూ వచ్చినట్లు ఫారెస్ట్ అదికారులు తెలిపారు. భూపాలపల్లి జిల్లా నుంచి ఈనెల 29 తెల్లవారు జామున ములుగు జిల్లాలో పెద్దపులి రాగా సోమవారం సైతం మరో పులి వచ్చినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ వెల్లడించారు. ఆదివారం రాత్రి వచ్చినది మగ పులి కాగా, ఆ తరువాత వచ్చింది ఆడపులిగా అడుగులను బట్టి గుర్తించామన్నారు. పందికుంట రేంజ్ నుంచి సర్వీపూర్ మీదుగా వైల్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి మగపులి వెళ్లిందని, దానిని వెతుక్కుంటూ వచ్చినది ఆడ పులి అని తెలిపారు. మండలంలోని అబ్బాపూర్ శివారు పంట పొలాలలో అడుగులు గుర్తించినట్లు రేంజర్ వెల్లడించారు. మంగ పులితో ఆడ పులి జత కట్టేందుకే ఈ విధంగా తిరుగుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే పులుల రాకతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట తదతిర గ్రామాల ప్రజలు, పశుపోషకులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎలాంటి సంఘటన జరుగుతుందోనని భయపడుతున్నారు. అయితే రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎవరికైనా పులుల సమాచారం తెలిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా పులులకు హాని కలిగించే విధంగా వ్యవహరిస్తే వైల్ లైఫ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# భవిష్యత్ మీ చేతుల్లోనే

**ప్రాణాలను కాపాడుకోవాలి... జాగ్రత్త గా డ్రైవింగ్ చేయాలి**

**ట్రాఫిక్ నిబంధన లను పాటించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రాణాలు అతి ముఖ్యమని రోడ్ భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు స్థానిక ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్ లో మంగళవారం రోడ్ భద్రత, ప్రమాద నివారణ ల పైన ఆర్టిఏ మెంబెర్ అభి గౌడ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈసందర్భంగా లకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భౌగోళికంగాజిల్లా లో నేషనల్ హై వే, ప్రధాన రహదారులు ఎక్కువ విస్తీర్ణం తో ఉన్నాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లను తప్పకుండ పాటించాలన్నారు. మితిమీరిన వేగం తో ప్రమాదం బారిన పడ్డ వ్యక్తి వల్ల వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా,మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి అని,నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తెలిసి ఉండాలని, వాటిని అందరూ పాటించాలన్నారు. లైసెన్స్, ఇన్స్యూరెన్స్ ను తప్పకుండ కలిగి ఉండాలని, హెల్మెట్ ని ధరించాలన్నారు. సెల్ మాట్లాడుకుంటూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, అలాగే మితిమీరిన వేగం తో వాహనాలనలను నడపవద్దని కలెక్టర్ సూచించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటున్నట్టు గమనిస్తే వెంటనే తమకు సమాచారం ఇస్తే వారికి 10,000 రూపాయల రివార్డ్ ఇస్తామన్నారు .కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్టిఏ మెంబెర్ అభి గౌడ్, వివిధ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు**

**మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు**



కాటారం, డిసెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: ఎరువులను అక్రమంగా నిల్వచేసిన, అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ కలిసి ఎరువుల డీలర్ అవుట్లెట్లను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా డీలర్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను ఫైవ్స్ యాప్ ద్వారా ధృవీకరించారు. స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలు, బిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించి, ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని డీలర్లకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



గణపురం రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధనుర్మాసం సందర్భంగా శుక్ల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృతాలతో పాటు కాళేశ్వర త్రివేణి సంగమ జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.



# యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో జిల్లా ముందుంది



**ఈ యాప్ వలన ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గుతుంది**

**అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపిస్తుంది**

**యాప్ బుకింగ్ గురించి రైతులకు వివరంగా తెలియజేయాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): యూరియా బుకింగ్ యాప్ రైతులకు సులభంగా యూరియా పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందనిజనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ పీఏసీఎస్ ను సందర్శించిన కలెక్టర్ యూరియా యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను ఫర్టిలైజర్ బుక్కింగ్ యాప్ పని తీరును స్వయంగా పరిశీలించారు.యాప్ పైన రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యాప్ వల్ల యూరియా కొనుగోలు సులభమయ్యిందని రైతులు సంతోషం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు.జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలని, మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దనిరైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.జనగాం జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందన్నారు. కేవలం 8 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 30 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 70452 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ అయ్యిందన్నారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు కలిగిన ముఖ్య ప్రయోజనాలు గురించి వివరించారు. పీపిబి నంబర్ పంట వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చన్నారు.అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు.ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గుతుందన్నారు.అక్రమాలు, ద్వంద్వ విక్రయాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు. రైతుల సమయం ఖర్చు ఆదా అవుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగు తున్న యూరియా విక్రయ ప్రక్రియను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు



సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడి తో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్లో ఉంచడం అనుమతించబడదని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు తాము సాగు చేస్తున్న పంటకు మాత్రమే, పంట దశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని,ఆర్డీవో డిఎస్ వెంకన్న,ఎంఏవో చంద్రన్ కుమార్,ఆర్ ఐలు శ్రీకాంత్,సతీష్ సీఈవో ముగ్దుమ్ అలీ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లపై ప్రత్యేక నిఘా

**ఎస్సీ హాస్టల్ విద్యార్థిని కొట్టిన ఘటనలో వార్డెన్ సస్పెన్షన్**

**క్రిమినల్ కేసు నమోదు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**హాస్టల్ ను సందర్శించి విద్యార్థినిలతో మాట్లాడిన కలెక్టర్**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్:ప్రభుత్వ హాస్టళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఎస్సీ హాస్టల్ విద్యార్థిని కొట్టిన ఘటనలో వార్డెన్ పై పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని అదేవిధంగా పోలీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ముఖాముఖీ అయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ చదువుతున్న హాస్టల్ విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమని, తక్షణమే ఎస్సి అభివృద్ధి అధికారి ద్వారా విచారణ నిర్వహించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హాస్టల్లో జరిగిన ఈ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు వార్డెన్ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు బాధ్యురాలిపై శాఖాపరమైన చర్యలే కాకుండా, క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ అధికారిని ఈ ఘటనపై ప్రత్యేక విచారణాధికారిగా నియమించామని, ఇప్పటికే హాస్టల్ను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు. బాధిత విద్యార్థినికి హాస్టల్లోని ఇతర విద్యార్థినులకు తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హాస్టల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్ల రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు.విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యతని, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్ లో ప్రవేశించిన వ్యక్తి ఎవరనేది విచారణ జరుగుతున్నదని, విచారణ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తిపై పోలీస్ కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

**రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యూరియా ఎరువుల పంపిణీపై నేడోక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2025– 26 సంవత్సరం లో జిల్లావ్యాప్తంగా అన్ని పంటలు కలిపి 1,12,345 ఎకరాలు నేటి వరకు సాగులో ఉన్నాయని తెలిపారు. గత యాసంగిలో ఇప్పటికే 12,543 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ యాసంగిలో ఇప్పటివరకు 14375 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో డీలర్ల షాపులలో 434 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మార్క్ ఫైడ్ వరంగల్ జిల్లాలో 5700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం 1,65,000 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని తెలిపారు. రైతులకు అవసరమున్న మేరకు, పంట దశలకు అనుకూలంగా, పంటల విస్తీర్ణం వారిగా నిరంతరముగా ఎలాంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేస్తామన్నారు. రైతుల కొరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి అన్ని యూరియా విక్రయ కేంద్రాలు, షాపులు తెరిచి ఉంటాయని, అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్కోఫర్స్, క్రైమ్, షీ టీమ్స్తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా వేడుకలను ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముం దస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతం లో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని తెలిపారు. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రధానంగా వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించ బడుతుందని తెలిపారు. వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేసేలా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## డి.ఎస్.పి సూర్యనారాయణ



కాటారం, డిసెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను కాటారం మండల కేంద్రంలోని చింతకానిక్ క్రాస్ వద్ద డీఎస్పీ సూర్యనారాయణ, ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల ప్రారం భించారు. అండర్ 16,18,20 విభాగాలలో పోటీలు నిర్వహించారని, సుమారు 200 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. పోటీలో విజయం సాధించిన క్రీడాకారులు జనవరి 2న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడలు ఆడటం వల్ల శారీరకు దృఢత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోరట్స్ కోటాల ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, సెక్రెటరీ పూతల సమ్మయ్య, స్పాన్సర్ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కుమార్, మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్,




కడారి విక్రమ్, ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులు అజయ్, సాంబమూర్తి, సారంగపాణి, రాజు , పి ఈ టి లు రఘువీర్, లక్ష్మణ్, పూర్ణిమ, విజయలక్ష్మి, గౌతమి, రవికుమార్, రమేష్, చందు, జితేందర్, వీరన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ దంపతులు



గోవిందరావుపేట, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చల్వాయి గ్రామంలో గల బ్రహ్మసూత్ర మిళిత సూర్య ప్రభావిత శోభిత శంకు చక్ర హనుమాన్ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచిగా ఎన్నికైన మేకల రాధ-సుదర్శన్ లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వీరమాచినేని వెంకటేశ్వర్ రావు, వాసం స్వామి, గింజీపెల్లి కిషోర్, కాసర్ల రాంబాబు, సలేంద్ర రాజుకుమార్, మణికంఠ ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన కిరణ్ కుమార్, అర్చకులు సలేంద్ర రాజేంద్ర చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గణపురం సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులు



గణపురం రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : గణపురం సిఐ కరుణాకర్ రావు ను మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పాలనపరమైన విషయాలలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ సర్పంచ్ దంపతులకు హామీ ఇచ్చారు.



## రైతులకు యూరియా పంపిణీ



కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒకరోజు ముందు గ్రామాలకు పంపించి మంగళవారం సుమారు 5351 బస్తాల యూరియాను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీఓ మధుసూదన్ వివిధ యూరియా పంపిణి సెంటర్లను కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్నతో కలిసి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతులు ఎవరూ యూరియా కోసం ఆందోళన చెందవద్దని, మండలానికి కావలసిన యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎవరూ అధైర్య పడవద్దని సూచించారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండో విడతలో ఉన్నందున త్వరలో యాప్ అందుబాటులోకి వస్తున్నందున కేసముద్రం మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు ,వ్యవసాయ విస్తరణ అధికారులు, జిపిఓ లు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

జఫర్ ఘడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని ఆలయాల్లో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఏకాదశి పర్వ దిన సందర్భంగా భక్తుల





తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి.ప్రతి ఏటా ఆషాడమాసంలో వచ్చే ఏకాదశికి హిందూ మతంలో అత్యంత ప్రత్యేకత ఉంది. ఈ రోజు నుండి వైకుంఠ వాసుడైన మహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్ళుతాడని భక్తుల నమ్మకం. ఈ రోజున భక్తులు ముఖ్యంగా విష్ణు ఆలయాలను సందర్శించి శ్రీహరిని భక్తితో కొలుస్తారు.ఈ రోజున భగవంతున్ని స్మరిస్తూ ఉపవాసం ఉంటే మంచిదని భక్తుల నమ్మకం.ఈ ఏకాదశినే తొలి ఏకాదశి అని కూడా అంటారు. హిందువులు జరుపుకునే పండుగలు ఏకాదశి తర్వాతనే ప్రారంభం అవుతాయని పండితులు తెలిపారు. మండల కేంద్రంలోని సీతారాముల ఆలయంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సంఘం మహిళలు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### భూపాలపల్లి బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య



మల్హర్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భూపాలపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఇంచార్జి విజయగిరి సమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం శ్రీకాంతచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య లాంటి అనేక మంది ప్రాణత్యాగాలతో పాటు ఉద్యమకారులు, విద్యార్థులు, కళాకారులు ఎందరో తమ వత్తులు, వ్యాపారాలను పక్కన పెట్టి దశాబ్దాలుగా సకలజనుల సమ్మె, సహాయ నిరాకరణ, మిలియన్ మార్చ్ అసెంబ్లీ ముట్టడి లాంటి ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఏర్పాటు జరిగిన తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారులను పూర్తిగా విస్మరించిందని విజయగిరి సమ్మయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉద్యమ కారులను ఆదుకుంటామని మానిఫేస్టోలో పేర్కొన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, హెల్త్ కార్డు, బస్, ట్రైన్ పాస్ లు ఇచ్చి జార్ఖండ్ తరహాలో ఆదుకుని న్యాయం చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగం, ఉద్యమకారులను గుర్తించి నామినేటెడ్ పదవులను ఇవ్వాలని అమరవీరుల ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపాలిటీపైన గులాబీ జెండా ఎగరడం ఖాయం



### బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపైగులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య మాట్లాడారు.మున్సిపాలిటీకి మొట్టమొదటి ఎన్నికలు రాబోతున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తాను కేసీఆర్ ను ఒప్పించి, మెప్పించి,20 వేల జనాభాతో మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. తానుఇక్కడే పుట్టి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ నియోజకవర్గం కడియం శ్రీహరికి రాజకీయ జన్మ నిచ్చిందని దీనిని తాకట్టు పెట్టి బిడ్డను ఎంపీగా గెలిపించుకున్నాడనిఆరోపించారు. ఈ ప్రాంతం అభివృద్ధికి రిజర్వాయర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి,మార్కెట్ లో 5 వేల మెట్రిక్ టన్నుల గోదాము కట్టడం,ఫైర్ స్టేషన్, ఇండోర్ స్టేడియం,పాత కాలనీ రైల్వే గేటు వరకు సెంట్రల్ లైటింగ్,ఎమ్మెల్యే క్యాంపు ఏర్పాటుతోపాటు 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ప్రపోజల్స్ తీసుకురావడం జరిగిందమన్నారు. మున్సిపాలిటీలో ఓటు అడిగే హక్కు కడియంకు లేదని తనకే ఉందని అన్నారు.రెండు సంవత్సరాలలో కడియం చేసింది ఏమిలేదనిఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి తట్ట మట్టి తీయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి,రైతు భరోసా సమయానికి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డిరాక్షస పాలన కొనసాగుతుందని,కడియం శ్రీహరి నిసిగ్గుగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని,బీఆర్ ఎస్ లోనే ఉన్నానని చెప్పడం సిగ్గు చేటన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్,మున్సిపాలిటి అధ్యక్షుడు కనకం గణేష్,నాయకులు మహేందర్ రెడ్డి,పెసరు సారయ్య, కుంభం కుమారస్వామి, అన్నెపు అనిల్, ప్రజేష్,చింత శ్రీనివాస్, గాదె రాజు,గుర్రం చిట్టిబాబు,ఆకారపు అశోక్,హీరాసింగ్ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచానికి తెలిసేలా

# వైభవంగా జాతర నిర్వహిస్తాం



**యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలి**

**అధికారుల సమన్వయం తో జాతర విజయవంతం చేయాలి**

**వనదేవతలకు మొక్కులు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



తాడ్వాయి డిసెంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తామని,జాతర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని,అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం కల్వపల్లి నుండి ఊరట్టం వరకు రహదారి,కల్వర్టు నిర్మాణ పనులను, ఊరట్టం – కొండాయి రహదారిని పనులను, కల్వర్టు నిర్మాణాన్ని ఆలయ ప్రాంగణం ఫ్లోరింగ్ పనులను,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి పరిశీలించారు.అనంతరం మేడారం హరిత హోటల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారం జాతర అభివృద్ధి పనులను శాఖల వారీగా కూలంకషంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షిఫ్ట్ ల వారిగా సిబ్బందిని ఉపయోగిస్తూ యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా పనిచేసే జాతరను విజయవంతం చేయాలని సూచించారు.గత జాతర కంటే భక్తుల సంఖ్య



పెరిగే అవకాశం ఉందని, భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.జాతర సమయంలో రెప్పపాటు సమయం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, తాడ్వాయి, పసర మేడారం చుట్టుపక్కల 10 గ్రామాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపులా బోర్ వెల్స్ చేతి పంపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర సమయంలో క్యూలైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని, క్యూలైన్స్, షేడ్స్ నిర్మాణాలలో వేగం పెంచాలని అన్నారు. ములుగు ఘట్టమ్మ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేయాలని కొత్తూరు ,నార్లపూర్ రహదారి పనులు, గోవిందరాజుల పూజారుల కోసం ఊరట్టం వద్ద నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులకు జాతర అనంతరం కూడా వచ్చే భక్తులకు నిరంతరం వైద్య సదుపాయాలు అందించాలని, జాతరకు వచ్చే రహదారుల జంక్షన్ లలో కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, పార్కింగ్ స్థలాలు, ములుగు గట్టమ్మ వద్ద ఫీడింగ్ రూమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి,ఆర్డీవో వెంకటేష్ , డి.ఎస్.పి రవీందర్ , విహో వీరస్వామి ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు సేవలు అందించాలి

**రెడ్ క్రాస్ సొసైటీ కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా**

**జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరిష్**

హనుమకొండ, డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: శాశ్వత సభ్యులు మరింత ఉత్సాహంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ , రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ మరియు రక్తదాన ఉద్యమ పితామహులు కార్ల్ ల్యాండ్ స్టైనర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా 2022–23, 2023–24 మరియు 2024–25 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలు, ఆడిటెడ్ అకౌంట్లు, అలాగే రాబోయే సంవత్సరానికి ఆదాయ, వ్యయ అంచనాలను సర్వసభ్యులకు వివరించారు. వార్షిక నివేదికను సోదా రామకృష్ణ ప్రతిపాదించగా, మండల పరశురాములు బలపరిచారు. అలాగే 2025–26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను బండి సారంగపాణి ప్రతిపాదించగా, ఓరుగంటి







లైలా బలపరిచారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు రెడ్ క్రాస్ సొసైటీకి అందిస్తానని హామీ ఇచ్చారు. శాశ్వత సభ్యులు మరింత ఉత్సాహంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ ప్యాట్రన్లను జిల్లా కలెక్టర్ మరియు పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్వసభ్య సమావేశానికి వచ్చిన పాటర్న్స్, జీవితకాలసభ్యులకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. మాగంటి శేషు మాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ల రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ , అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డీటీఓ ఎ. శ్రీనివాస్ కుమార్, టీజీవో ఏ. జగన్మోహన్ రావు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, టీఎన్జీవో రాజేందర్, సోమన్న, రెడ్ క్రాస్ ప్యాట్రన్లు పొన్నాల రామ్ మోహన్, రావుల అనిల్ కుమార్, గంద్ర నరోత్తమ్ రెడ్డి, జి. వెంకట్ నారాయణ, శాశ్వత సభ్యులు నడెం శాంతి కుమార్, బోడ డిన్న, కుసుమ శ్యామ్ సుందర్, నేహాల్, యాకుబ్ రెడ్డి,మండల పరుశరాములు, కార్పొరేటర్ : మానస రాంప్రసాద్, తాడిశెట్టి విద్యాసాగర్, జి. రవీందర్, గోపాల్, పి. శ్రీనివాస్, ట్రాన్స్‌జెండర్ స్టేట్ ప్రెసిడెంట్ లైలా, గుంటి స్వప్న, పూర్ణిమ రెడ్డి, రేష్మ, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది, జీవితకాల సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# చదువు, క్రీడలు రెండూ ముఖ్యమే

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: చదువు క్రీడలు రెండు ముఖ్యమైన అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని ధర్మకంచ మినీ స్టేడియం లో జిల్లా స్థాయి పాఠశాలల విద్యార్థుల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై, జ్యోతిప్రజ్వలన, జాతీయ పతకావిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎంశ్రీ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు లబ్ది పొందాలని, చదువుతో పాటు ఆటలు కూడా బాగా ఆడాలని, చదువు ఆటలు రెండు ముఖ్యమే అని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల ఆట తీరు చూసి . క్రీడల్లో మెలకువలు నేర్చుకునే అవకాశాలు చాలా ఉంటాయని అలాంటి వాటిని గమనించి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం క్రీడ జట్ల వద్దకి వెళ్లి బాగా ఆడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏడి సత్యనారాయణ మూర్తి, సీఎమ్ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**- శ్రీ లక్ష్మీ నారాయణ నామంతో మారుమోగిన దేవాలయాలు**
**- ఉదయం నుంచి దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం**



ఆత్మకూరు డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం పంచామృతాలతో వేద పండితులు విశేష అభిషేకాలు నిర్వహించారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయంలో ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం కు ఎంతో భక్తిశ్రద్ధలతో తరలివచ్చారు. వేద పండితులు శ్రీ సీతారామచంద్ర స్వామి కి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామికి వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో విశేషాభిషేకాలను నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా తో పాటు 15వ పాసురమును భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఉత్తర ద్వార దర్శనము చేసుకొని మొక్కులు చెల్లించి తనివి తీర వేడుకున్నారు. ఈ వేడుకల్లో ఆత్మకూర్ సర్పంచి పర్వతగిరి మహేశ్వరీ రాజు గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ టింగిల్ కార్ సత్యనారాయణ, వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజుల, వికాస్ తరంగణి మండల అధ్యక్షులు పోలు రాజేష్ కుమార్, టీటీడీ ప్రచార కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని గుడపాడు లో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి భాగస్వామ్యం లో అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. భక్తులంతా శ్రీరామ నామ స్మరణతో దేవాలయం అంత మారుమోగింది. అక్కంపేటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను సర్పంచ్ ముద్దం సాంబయ్య భక్తులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు.



## ఘనంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ మాజీ అధ్యక్షులు రమణ జన్మదిన వేడుకలు



నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) నెల్లికుదురు మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మాజీఅధ్యక్షులుకడారి వెంకటరమణ పుట్టినరోజు వేడుకలలో భాగంగామంగళవారం మండల కేంద్రంలోమండల ఫోటోగ్రాఫర్లు రమణ కు శాలువా కప్పి సత్కరించినఅనంతరం కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు వేముల శ్రీనివాస్,శ్రీధర్, యాకాంతం, రవి, నరేష్, విశ్వనాథ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి కల్లులో ఎలుక కలకలం

**- ఎలుక చచ్చిన తాటికల్లు త్రాగినవారు అస్వస్థత**



ఆత్మకూరు డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామం తాటివనంలో తాటికల్లు విక్రయిస్తున్న మండువాలో జరిగిన ఘటన ప్రజలను తీవ్రంగా కలవరపెట్టింది. తాగుతున్న తాటికల్లులో ఎలుక మరణించి కనిపించింది. నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఈ మండవ కేంద్రంలో చచ్చిన ఎలుక తాటికల్లు తాగిన నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పలువురు అస్వస్థతకు గురయ్యారని స్థానికులు తెలిపారు. వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పులతో బాధపడిన వారు చికిత్స కోసం స్థానిక ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చిందని సమాచారం. ప్రజల ఆరోగ్యాలతో బహిరంగంగా చెలగాటం ఆడినట్టేనని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీరుకుళ్ళ గ్రామంలోని తాటివనంలో కల్లు విక్రయిస్తున్న గౌడ లు కనీస పరిశుభ్రత కూడా పాటించకుండా తాటికల్లును విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ వందల మంది వినియోగించే తాటికల్లును ఇలాంటి అపరిశుభ్ర పరిస్థితుల్లో ఉంచడం నిర్లక్ష్యమని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు చేయకపోవడం, సోచనీయం .ఫిర్యాదులు వచ్చినా కూడా పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అని మండిపడుతున్నారు. నీరుకుళ్ళ గ్రామంలోని తాటికల్లు కేంద్రాలు ఇష్టారాజ్యంగా మారాయని విమర్శిస్తున్నారు. ఈగలు ఎలుకలు పడిన కళ్ళు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నీరుకుళ్ళ గ్రామంలోని తాటికల్లు విక్రయ కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# దేవాదాయ శాఖలో వేతన అసమానతలు తొలగించాలి

**- అర్చక ఉద్యోగుల కోసం చట్ట సవరణ చేయాలి**
**- ధూప-దీప నైవేద్య అర్చకులను శాఖ పరిధిలోకి తీసుకురావాలి: గంగు ఉపేంద్ర శర్మ**
**- అర్చక ఉద్యోగుల డిమాండ్లపై జేఏసీ సమావేశం**

భీమదేవరపల్లి, డిసెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): దేవదాయ శాఖలో కొనసాగుతున్న వేతన అసమానతలను వెంటనే తొలగించి, ధూప-దీప నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆలయ ఉప ప్రధాన అర్చకుడు కంచనపల్లి రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దూప-దీప నైవేద్య అర్చకుల కోసం ప్రత్యేకంగా చట్ట సవరణ చేసి వారిని దేవాదాయ శాఖలో భాగం చేయాలని కోరారు. దేవాదాయ శాఖకు రక్షణ కవచంగా మారిన 30/87, 2007 చట్టంతో పాటు 888 జీఓలను సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే 6ఎ, 6బి, 6సి కేటగిరీ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మూడు కేటగిరీ దేవాలయాల్లో పనిచేస్తూ ఇప్పటికీ రెగ్యులర్ కాకుండా ఉన్న అర్చక ఉద్యోగులు సుమారు 8 వేల మంది ఉన్నారని తెలిపారు. వారి హక్కుల సాధన కోసమే ఈ పోరాటం చేపట్టినట్లు స్పష్టం చేశారు. 121 జీఓను రద్దు చేసి, దేవాలయాల్లో ఐదేళ్ల సేవ పూర్తి చేసిన తాత్కాలిక అర్చకులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కోరారు. కాలయాపన చేయకుండా దేవాదాయ శాఖలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 16 వేల దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు, ధూప%-%దీప నైవేద్య అర్చకులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 2న మడికొండలో నిర్వహించనున్న వరంగల్ ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ మాట్లాడుతూ, దేవాదాయ శాఖలో అధికారులకు ఒక విధమైన వేతన విధానం, అర్చక ఉద్యోగులకు మరో విధమైన విధానం అమలులో ఉండటం అన్యాయమని అన్నారు. ఈ అసమానతలను తొలగించి 'ఒకే శాఖ-ఒకే వేతన విధానం' అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత శర్మ, అర్చకులు తాటికొండ వినయ్ శర్మ, నందనం సందీప్ శర్మ, తాటికొండ రమేష్ శర్మ, జానకీపురం రవి శర్మ, శరత్ చంద్ర, శివకుమార్, శ్రావణ్ కుమార్, సిబ్బంది రవి, శ్రీధర్, బిక్షపతి, రాజేందర్, రాజు, కల్యాణి, చాంద్‌బీ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గుదిబండలా యూరియా యాప్

## - యాప్ లేకుండా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్
## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు విధానం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బస్తాలు సరఫరా చేయడం చేతకాని రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. స్మార్ట్ ఫోన్లు వాడడం రాని రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ రైతులకు యూరియా సరఫరా యాప్ ద్వారా కాకుండా నేరుగా సులభంగా సరఫరా చేయాలని అన్నారు. యాప్ వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని, ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వీడనాడీ వ్యవసాయానికి మద్దతుగా నిలువాలని అన్నారు.

## మధు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి అధైర్యపడొద్దు మీకు నేనున్నానంటూ రోదిస్తున్న ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డ్ సభ్యులు చిలుకూరి నర్సయ్య తోటకూరి రమేష్ గోడిషాల శ్రీనివాస్ కార్యకర్తలు చింత ఐలయ్య చింత ఎల్లయ్య కొంగ అశోక్ నీరటి పెద్ద ఉప్పలయ్య నీరటి చిన్న ఉప్పలయ్య మైసయ్య కారుపోతుల వెంకన్న పత్తేపురం శేఖర్ కన్నె సోమన్న కారుపోతుల యక్కస్వామి కారుపోతుల నరేష్ కారుపోతుల మహేష్ ఆకుల సంతోష్ తోటకూరి సందీప్ కారుపోతుల సురేష్ కారుపోతుల సతీష్ తోటకూరి మహేష్ లోడంగి రాజు వేల్పుల ఉమేష్ బేతి ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటిఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు డా భూక్యా ఉమా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని భగవంతుని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రార్థించారు.

## మూసేసిన పాఠశాల తక్షణమే తెరిపించాలని సిపిఐ మరియు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన






మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డ్ నందమూరి నగర్ లోని ఎంపీపీ ఎస్ ఉర్దూ మరియు ఇంగ్లీష్ పాఠశాలలు సెప్టెంబర్ లోనే అర్ధాంతరంగా మూసివేయడం వలన ఈ ప్రాంత విద్యార్థులకు ఇబ్బందుల అవుతున్నాయని సిపిఐ ఇన్సాఫ్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ఆందోళనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ ఇన్సాఫ్ జిల్లా నేత ఎండి ఫాతిమా లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు మూడు వార్డుల్లోని 10 కాలనీలకు చెందిన మైనార్టీ విద్యార్థులు ఈ ప్రాంతంలో ఉన్న ఉర్దూ మీడియం లోనే చదువుతున్నారన్నారు అర్ధాంతరంగా విద్యార్థులకు చెప్పకుండా సెప్టెంబర్ లోనే ఈ పాఠశాల కూసివేయడంతో విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోయి చదువు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు వెంటనే పాఠశాలలు తెరిపించాలన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉందా ఈ ఉర్దూ పాఠశాలను మూసి వేయడంతో కంకర బోర్డ్ లో ఉన్న ఉర్దూ పాఠశాలపై ప్రభావం పడి భవిష్యత్తులో దానికి కూడా ఇబ్బందులు వస్తాయని వెంటనే ఈ పాఠశాలలు తెరిపించాలన్నారు ఈ ప్రాంతంలోని నందమూరి నగర్ ధర్మన్న కాలనీ లెనిన్ నగర్ జగన్ కాలనీ ఎన్జీవోస్ కాలనీ యాదవ నగర్ ఇంద్ర కాలనీ ఈ కాలనీలలో మైనార్టీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ స్కూల్లో చదువుతుండే వారిని స్కూల్ మధ్యలోనే ఆపేయడం వలన చదువు లేక విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆగిపోయారని వెంటనే తెరిపించకపోతే ఆందోళనలు చేస్తామని నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట వెంకన్న ఎండి రఫీ ముజాహిద్ ఇమ్రాన్ మంద శంకర్ తండ శ్రీనాథ్ ముబీన్ లతీఫా రుబీనా ఫరీదా దీపిక రాణి రఫీ వీరభద్రం షాహిదా ఉపేందర్ ఉపేంద్రమ్మ పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ చేసిన అధికారులు




దంతాలపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి దేశీరామ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ సుమలత,ఏవో వాహిని, ఎస్సై పిల్లల రాజు,సీఈఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



భీమదేవరపల్లి, డిసెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు కొనసాగగా, స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజలు అనంతరం భక్తులు వీరభద్ర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తజన సందడితో కళకళలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఈవో కిషన్ రావు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు సజావుగా నిర్వహించారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి

### - ఎస్పీ శబరీష్



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. డిసెంబర్ 31 మరియు జనవరి 1 తేదీల్లో ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై క్రాకర్స్ కాల్చడం కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ హెచ్చరించారు. డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే" అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ శబరీష్ కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో విశేష ఆరాధనలు, సామూహిక స్తోత్ర పారాయణాలు
- ముక్తి ప్రదాయకమైన ముక్కోటి ఏకాదశి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. దేవాలయంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారలకు ప్రాతఃకాల సుప్రభాత సేవతో ప్రారంభమై అష్టోత్తర శతనామార్చలు, విశేష ఆరాధనలు, శాత్తుమురై సేవాకాలం నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు జరిపారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారలను దర్శించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాద వితరణతో పాటుగా మహాదాశీర్వచనం అందించారు. అనంతరం జనగామ భక్తబృంధం వారిచే సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, పదకొండుసార్లు హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, కీర్తలను జరిపారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ముక్తి ప్రదాయకమైనదని, మంగళవారం రోజున భగవానుడు వైకుంఠ ద్వారాలు తెరచి భక్తులను అనుగ్రహిస్తాడని, నేడు భగవత్ ఆరాధనతో సమస్త పాపాలు తొలిగి అనంత పుణ్య ఫలితాలు లభిస్తాయని అన్నారు. ధర్మ ప్రచారంలో తమవంతు బాధ్యతగా జనగామ భక్తబృంధం దేవాలయాల్లో సామూహిక స్తోత్ర పారాయణ కార్యక్రమాలు చేపట్టడం, మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి భక్తబృంధం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భక్తబృంధం నిర్వాహకులు పజ్జూరి శారద మాట్లాడుతూ మహిళా సాధికార శక్తికి, ఆధ్యాత్మిక భక్తికి, శాశ్వత ముక్తికి నిత్యం భగవంతుడి ఆరాధన ఎంతో అవసరం అని, దైనందిన జీవితంలో కనీస ధర్మంగా చేయవలసిన స్తోత్ర పారాయణాలు తప్పకుండా నేర్చుకోవాలని, మహిళల్లో ధార్మిక చైతన్యం నింపడానికి, సనాతన వైదిక సంస్కృతులను, దేశభక్తిని ప్రచారం చేయడం కోసం మహిళలకు స్తోత్రాలు నేర్పిస్తూ దేవాలయాల్లో సామూహిక స్తోత్ర పారాయణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సామూహిక పారాయణ శక్తితో మనలో దైవత్వ శక్తి ఉత్తేజితమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, తూముకుంట్ల ఉమాకర్ రెడ్డి, రాంబాబు, కందాడి యాదగిరి, సిద్దిరెడ్డి, పజ్జూరి శారద, మాదారపు కల్పన, ఎ. రమ్య, వై. రాధిక, పి. రమాదేవి, వై. లతా శ్రీ, కె. వినోద, ఆర్. మల్లేశ్వరి, బి. పద్మ, ఎం. జీవన, మాతృశక్తి సభ్యులు గజ్జెల అలివేలు, జక్క జ్యోతి, శ్రీవాణి, యెలసాని నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు..



# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ నందినగర్ లో మంగళవారం బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఫలితాలు రావడం పట్ల కేసీఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

# హనుమాన్ దేవాలయంలో కన్నులపండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : జనగామ 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ హనుమాన్ దేవాలయం లో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి ఆకులులతో అలంకరించి తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన, నిర్వహించి, అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, భక్తులు పాల్గొన్నారు.

# బొమ్మ గన్ ఉపయోగించి డబ్బులు వసూలు చేస్తున్న నిందితున్ని అరెస్టు చేసిన జనగామ పోలీసులు



జనగామ టౌన్ డిసెంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో ఆదివారం రోజున మధ్యాహ్నం బాధితుడు అయిన మల్లిగారి సతీష్ జనగామలోని గవర్నమెంట్ ఆసుపత్రి ముందు ఉన్నటువంటి సింధు లిక్కర్ మార్ట్ లో తన స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తుండగా నిందితుడు అయిన ఇంజ ప్రశాంత్ అలియాస్ ప్రసాద్ ఐలయ్య, గబ్బెట గ్రామం, రఘునాథపల్లి మండలంకు చెందిన నిందితుడు తన వద్ద ఉన్న బొమ్మ గన్ ఉపయోగించి బాధితుడు అయినటువంటి మల్లిగారి సతీష్ తలపై బొమ్మ గన్ పెట్టి 5000 డబ్బు ఇవ్వు లేకుంటే నిన్ను చంపుతా అని బెదిరించడంతో బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు జనగామ పోలీస్ లు కేసు రిజిస్టర్ చేసి, నిందితున్ని జనగామ చౌరస్తా వద్ద ఎస్సైభరత్ అరెస్ట్ చేసి అతని వద్ద నుండి బొమ్మా తుపాకి (టాయ్ గన్) స్వాధీనపర్చుకొని, నిందితున్ని రిమాండ్ కు పంపనైనది. నిందితున్ని పట్టుకోవటంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై భరత్,ను పోలీస్ కానిస్టేబుల్స్ కృష్ణ, సాగర్, చరణ్ లను డీసీపీ ఏసీపీ అభినందించారు.



# విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్) : తెలంగాణ అసెంబ్లీలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సమస్యలపై వారు పడుతున్న ఇబ్బందులు గురించి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సాక్షిగా విశ్వబ్రాహ్మణుల కోసం ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణుల విశ్వకర్మల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ హైదరాబాద్ మణికొండ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి మా విశ్వబ్రాహ్మణులకు మి సపోర్టు ఎప్పుడూ ఉండాలని మా విశ్వబ్రాహ్మణల పై మి ప్రత్యేక చోరువ చూపాలని న్యాయం చేయాలని విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఇట్టి విషయంపై రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ కచ్చితంగా మీకు మా సపోర్టు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగాభవాని. పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

## - డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్

జనగామ టౌన్ డిసెంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి వెస్ట్ జోన్ పరిధిలో శాంతి భద్రతలు దెబ్బతినకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. ప్రజలు, యువత, వాహనదారులు చట్టాన్ని గౌరవించి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెస్ట్ జోన్ అంతటా కఠిన నిఘా డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 ఉదయం వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబందీలు వాహన తనిఖీలు రాత్రి గస్తీ పెంపు నిర్వహించనున్నట్లు డీసీపీ తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదంమద్యం సేవించి వాహనం నడిపితేవాహనం సీజ్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకోర్టు కేసు నమోదు ప్రమాదాలకు కారణమైతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. డ్రగ్స్‌కు జీరో టాలరెన్స్ న్యూ ఇయర్ వేడుకల పేరుతో డ్రగ్స్ వినియోగం, సరఫరా, నిల్వలను ఏ మాత్రం సహించబోమని డీసీపీ స్పష్టం చేశారు. హెూటళ్లు, పబ్‌లు, లాడ్జీలు, ఫంక్షన్ హాల్స్, బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక డ్రగ్స్ తనిఖీలు డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసులు, జైలు శిక్ష తప్పదని తెలిపారు. యువత క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.యువత, బైక్ రైడర్లకు హెచ్చరికబైక్ స్టంట్లు, రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ నిషేధం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి రోడ్లపై గుంపులు గుంపులుగా చేరి అశాంతి సృష్టించరాదు. ప్రజా స్థలాల్లో గొడవలు, అసభ్య ప్రవర్తన, శబ్ద కాలుష్యం చేయవద్దు. పోలీసు తనిఖీలకు పూర్తి సహకారం అందించాలి. చివరి హెచ్చరిక న్యూ ఇయర్ వేడుకల పేరుతో చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్ స్పష్టం చేశారు. సురక్షిత న్యూ ఇయర్ కోసం ప్రమాదాలు లేకుండా శాంతియుతంగా న్యూ ఇయర్‌ను స్వాగతిద్దాం.



# ఎంపీడీవో ను కలిసిన చిన్నమడూర్ సర్పంచ్ మైదం జోగేశ్వర్



దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల ఎంపీడీవో మేనక పాడేల్ ను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నమాడుర్ గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ గ్రామ ప్రజా ప్రతినిధులు. ఈ సందర్భంగా ఎంపీడీవోను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తి చిన్నమడూర్ 3వ వార్డు సభ్యులు భాషిపాక సోమయ్య గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెట్ పార్క్‌లో గల వ్యర్థాలను తొలగించండి

## - బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
## - క్షేత్ర స్థాయిలో పెట్ పార్క్‌ను సందర్శించిన కమిషనర్




హనుమకొండ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : పెట్ పార్క్ లో ప్రోగైన వ్యర్థాలను తొలగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం హన్మకొండ పరిధి బాల సముద్రం లో గల పెట్ పార్క్ ను కమిషనర్ ప్రత్యక్షం గా పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పెట్ పార్క్ నిర్వహణ సమర్థవంతం గా నిర్వహించాలని పార్క్ లో పడి ఉన్న చెత్త చెదారం ను అక్కడే గొయ్యి తీసి అందులో వేసి పూడ్చడం కానీ, అలా కానీ పక్షం లో రెండు డ్రమ్ములను ఏర్పాటు చేసి అందులో చెత్తను వేసేలా ప్రోత్సహించి అట్టి చెత్తను తరలించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఆర్ ఐ కృష్ణారావు, వార్డు ఆఫీసర్ నవ్య పాల్గొన్నారు.



# వాహనదారులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

## - ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్





ఆత్మకూరు డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుడెప్పాడ్ సెంటర్లో హెూటల్లు ,టీ స్టాళ్లు పండ్ల దుకాణాలను సిబ్బందితో కలిసి ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ మాట్లాడుతూ జన సామర్థ్యం అధికంగా కలిగిన గుడెప్పాడ్ సెంటర్లో రోడ్డుకు ఇరువైపులా వాహనాలకు అంతరాయం కలిగించే విధంగా ఉంటున్నాయి. కావున ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించుచు దుకాణాలను తన సిబ్బందిచే తొలగింప చేశారు.

# చెన్నారావుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

చెన్నారావుపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ శిబిరంలో శరత్ ఐ స్పెషలిటీ వైద్య బృందం పాల్గొని, కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురు గ్రామస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సమస్యతో బాధపడుతున్న వారికి కంటి సంరక్షణపై పలు సూచనలు మరియు జాగ్రత్తలు తెలియజేశారు.సర్పంచ్ కంది శ్వేత మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడే వారు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లితో కలిసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును హైదరాబాద్ నందినగర్ లోని వారి నివాసంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. ఈ సందర్భంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు అత్యధిక పంచాయతీలు గెలవడం పట్ల కేసీఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ మాలోత్ సురేష్.**

నర్సింహులపేట డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్.మండలం ప్రజలకు ఎస్ఐ ఎం సురేష్ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పలు సూచనలు చేశారు.డీజేలకు నిషేధం డిసెంబర్ 31న జిల్లాలో డీజేలు నిషేధించబడ్డాయి.నిబంధనలను ఉల్లంఘిస్తే పరికరాలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం మద్యం సేవించి వాహనం నడపడం నేరం.వేగంగా నడిపితే కేసులు నమోదు చేసి జైలుశిక్ష విధిస్తారు.ఆస్తుల ధ్వంసం, మహిళలపై అసభ్య ప్రవర్తనకు కఠిన చర్యలు ఇళ్లపై రాళ్లు విసిరినవారిపై, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలను ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ నిషేధం.బైక్ రేసింగ్ లేదా ముగ్గురు కలిసి ప్రయాణించిన వారిపై కేసులు నమోదు చేస్తారు.మాదక ద్రవ్యాలు, నిషేధిత మద్యం విక్రయాలపై చర్యలు గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకాలు చేయరాదు.ప్రభుత్వ ప్రాంగణాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తారు.మైనర్లు వాహనాలు నడిపితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తారు.ప్రజల సహకారం అవసరం పై నిబంధనల ఉల్లంఘన కనిపించిన వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన



వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎవరూ ఇబ్బంది పడకుండా, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని ఎస్ఐ మాలోత్ సురేష్ సూచించారు.

# మృత్యు గుంతలకు చెక్

- శ్రమదానంతో గుంతలు పూడ్చిన ఎమ్మార్పీఎస్ నాయకుడు
- రోడ్డుపై మృత్యుపాశాలుగా మారిన గుంతలు: స్వయంగా పూడ్చివేసిన
- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ





లింగాలఘణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక యశ్వంతపూర్ ఎప్పుడు రద్దీగా వాహనాలు తిరిగే రోడ్డుపై ఏర్పడిన ప్రమాదకరమైన గుంతల వల్ల నిత్యం ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజిక బాధ్యతగా గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ మాట్లాడుతూ... "ప్రభుత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అందుకే ఈరోజు మేము స్వయంగా రంగంలోకి దిగి గుంతలను పూడ్చడం జరిగింది" అని తెలిపారు. ఈకార్యక్రమంలో యశ్వంతపూర్ ఆటో యూనియన్ సభ్యుడు మామిడి దయాకర్ పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనులకు శ్రీకారం

- గ్రామ సమగ్రాభివృద్ధి కోసం కార్యక్రమాలు
- దాట్ల సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్





దంతాలపల్లి,డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):గ్రామ అభివృద్ధి లక్ష్యంగా దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం సురక్షిత త్రాగునీటి సరఫరా,మెరుగైన అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం పలు అభివృద్ధి పనులను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం చాలా అవసరం,రాబోవు రోజుల్లో భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుకర్,వార్డు సభ్యులు కొండ వెంకన్న,మిడతపల్లి నాగేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ






లింగాలఘణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామానికి చెందిన నల్ల చంద్రయ్య అకాల మరణం పట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి నివాసానికి చేరుకున్న సర్పంచ్, నల్ల చంద్రయ్య భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ నల్ల చంద్రయ్య మరణం మన గ్రామానికి తీరని లోటని, వారి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు, కాంగ్రెస్ గ్రామా శాఖా అధ్యక్షులు బత్తిని అశోక్ కుమర్ గౌడ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మాజీ ఎంపీటీసీ మోటె వీరాస్వామి ,సీనియర్ నాయకులు జెగ్గం ఆనంద్, యెనగందుల భాస్కర్, కొత్తకొండ గంగాధర్,జెగ్గం అశోక్ కొండ్ర యోనా, కొండ్ర ప్రవీణ్ ,నర్సింగ ఎల్లస్వామి, నర్సింగ కిరణ్ ,పాల్గొన్న వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# నూతన శ్రీ కోదండ రామాలయంలో
# వైభవంగా పూజలు, అభిషేకాలు

- ముక్కోటి ఏకాదశి వేడుకలు
- ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్



లింగాలఘణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : యశ్వంతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైనటువంటి శ్రీ శ్రీ సీత,లక్ష్మణా మరియు భక్తా ఆంజనేయ సమేత శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త శ్రీ ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ ఆధ్వర్యంలో దేవాలయంలో స్వామివారికి అభిషేకములు,అలంకరణ,లక్ష తులసి పుష్పార్చనలు మరియు ఉత్తర ద్వారా దర్శనాలు అంగరంగ మహా వైభవముగా ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్య నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వరసింగ్ మరియు కుటుబసభ్యులు, సందీప్ ఠాకూర్ , గ్రామ సర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్ ,మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాగేందర్, సంపత్, బాల్నే నరేష్ గౌడ్, బన్నీ,దామెర రమేష్ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది.

# 31 డిసెంబర్ ప్రతి సంవత్సరం
# వస్తుంది ప్రాణాలు పోతే మళ్ళీ రావు..

- డీజే లకు అనుమతి లేదు..
- చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు..
- సీఐ వై.సత్యనారాయణ..



కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం,ఇనుగుర్తి, నెల్లికుదురు మండల ప్రజలు 31డిసెంబర్ , నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి డీజేలకు అనుమతి లేదని,ప్రజలు గమనించి సహకరించాలని,నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పమని కేసముద్రం సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై. సత్యనారాయణ అన్నారు. మంగళవారం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ, డిసెంబర్ 31 , జనవరి 1 తేదీలలో కేసముద్రం సర్కిల్ పరిధిలో అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలు ఎవరూ కూడా 31 డిసెంబర్ రాత్రి రోడ్లమీద కేకులు కట్ చేయడం, ఓవర్ స్పీడ్ తో వెహికల్స్ నడపడం చేయరాదని, ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రోడ్లపైన క్రాకర్స్ కాల్చడం వంటివి చేయరాదని, డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కాని జీవితం కోల్పోతే మళ్ళీ రాదని,ముఖ్యంగా యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్నిపణంగా పెట్టవద్దని సీఐ సత్యనారాయణ సూచించారు. మద్యం సేవించి ఎవరూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు డిసెంబర్ 31 న కేసముద్రం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్ రాత్రి 11 గంటల తరువాత మూసి వేయబడునని, ప్రజలు గమనించాలని తెలిపారు. త్రాగిన మత్తు లో ఎవరూ ఇతరులతో అమర్యాదగ ప్రవర్తించాకూడదనీ, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా ఉండాలని సిఐ తెలిపారు.అదేవిధంగా చైనా మాంజా ఉపయో గించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధించడం జరిగింది. కావున చైనా మాంజా వినియోగించ కూడదనీ,ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని,పై నిబందనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కేసముద్రం సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై.సత్యనారాయణ తెలిపారు.

## జీవాలలో నట్టల నివారణతో ఎదుగుదలను మెరుగుపరచవచ్చు

### - సర్పంచ్ యాసం సంధ్య రమేష్



నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) మూగజీవాలైన గొర్రెలు మేకలలోనట్టలు నివారించడం వల్లవాటిలో ఎదుగుదల మెరుగుపరచని సర్పంచ్ యాసం సంధ్య రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నైనాల గ్రామంలో మేకలు, గొర్రెలకునట్టలనివారణమందులను ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్‌తో కలిసి సర్పంచ్ సంధ్యరమేష్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మూగజీవాలఎదుగుదలకు నట్టలనివారణకీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సోమా శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, వార్డ్ సభ్యులు ఆకుల వెంకటేష్, నారబోయిన రమగుట్టయ్య, యాసం వెంకటేశ్వర్లు,పెద్దగొల్లజాగిరిసత్తయ్య,ఆవుల సాయిమల్లు,బత్తిని అజయ్, ఆకుల అనిల్,ఆకుల సాయిమల్లు,దాసరి నరేష్,వంగ భిక్షం,జాగిరి వెంకన్న, ఆకుల బక్కులు, ఆకుల ఐలయ్య, జాగిరి హన్మంతు, ఆకుల వెంకన్న, ఆకుల వీరయ్య, ఆకుల నర్సయ్య నన్నెబోయిన ముఖేష్, గోపాల మిత్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 11 కెవి కంట్రోల్ ఏ బి స్విచ్ ఏర్పాటు

### - లైన్ ఇన్‌స్పెక్టర్ మాలోత్ కిషన్ నాయక్



నర్సింహులపేట డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్. మంగళవారం మండలంలోని ఫకీర తండ గ్రామపంచాయతీ పరిధిలోని బోడ్డి తండా శివారు ఆంగోతు పత్తు ఇంటి ప్రక్కన 11 కెవి కంట్రోల్ ఏ బి స్విచ్ విద్యుత్ శాఖ మాలోతుకిషన్ నాయక్ లైన్ ఇన్‌స్పెక్టర్,నూతన గ్రామ సర్పంచ్ గుగులోతు కైలా రవి మరియు ఉప సర్పంచ్ గుగులోతు కిషన్ వారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, రాజేష్, గుగులోతు వీర , గోగ్య భూక్యచంద్రు,గ్రామ సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కోసం వినతి



ఇనుగుర్తి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంగా ఏర్పడి ఒక్కొక్క కార్యాలయం రూపు దాల్చుకున్నప్పటికీ మండల కేంద్రంలో మాత్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుపై ఊసే లేకపోవడంతో మంగళవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తిలో పిఎసిఎస్ ను ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు మరియు డిసిఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసి, రెండవ జాబితాలో ఇనుగుర్తి పేరును చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, మురళి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పోలేబోయిన రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బొబ్బిలి మహేందర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్,రాజు,అశోక్, రాజాలు పాల్గొన్నారు.

# యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**- రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు**
**- ప్రత్యేక అధికారి జినుగు మరియన్న**



నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడవద్దని మండల ప్రత్యేక అధికారి జిలుగు మరియన్న అన్నారు. జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానూ సారం మంగళవారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, తహశీల్దార్ సి. హెచ్. నరేష్ మండలంలో యూరియా పంపిణిని పరిశీలించారు. అనంతరం వారుమాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్ లో పంటల సాగుకోసం రైతులఅవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని రైతులను కోరారు.

## తహసిల్దార్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్,ఉప సర్పంచ్



నర్సింహుల పేట డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్. తహసిల్దార్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్,ఉప సర్పంచ్. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ముంగిమడుగు సర్పంచ్ దొంతు శారదారవి, ఉప సర్పంచ్ దొంతు మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతు వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- అంగన్వాడీ కేంద్రాలకు ఆయాలు పునాది లాంటివారు**
**- అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీలత**



దంతాలపల్లి,డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): అంగన్వాడి కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని పెద్దముప్పారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత అన్నారు.మంగళవారం మండలంలోని రేఖ్య తండా అంగన్వాడి కేంద్రంలో సెక్టార్



అంగన్వాడీ(హెల్పర్స్) ఆయాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఆయాలు సెంటర్ కు పునాది లాంటి వారని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, పిల్లలకు మంచి ఆహారాన్ని అందించి,పిల్లలను,బాలింతలను,గర్భిణీలను కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని సూచించారు.ఆయాలు చేసే సేవ చాలా గొప్పదని అన్నారు,పిల్లలకు,బాలింతలు,గర్భిణులకు చేసే సేవలు చాలా గొప్పవని అభినందించారు. కార్యక్రమంలో సెక్టర్ ఆయాలు వెంకటలక్ష్మి, పద్మ, లక్ష్మి, శిల్ప, అరుణ, పూలమ్మ, వెంకటమ్మ,నీలమ్మ, మీరా, మాణిక్యమ్మ, నర్సమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**- లింగాలఘణపూర్ ఎస్ఐ హెచ్చరిక**
**- ఎస్ఐ శ్రావణ్ కుమార్**

లింగాలఘణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల ప్రజలకు లింగాలఘణపూర్ ఎస్ఐ శుభాకాంక్షలు తెలుపుతూనే, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ క్రింది మార్గదర్శకాలను జారీ చేశారు.మండలంలోని ప్రధాన రహదారులు మరియు కూడళ్లలో (ముఖ్యంగా జనగామ-సూర్యాపేట హైవేపై) ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తున్నాము. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేసి, భారీ జరిమానా విధిస్తాము.ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్, అతివేగం మరియు సైలెన్సర్లు తొలగించి శబ్దం చేస్తూ తిరిగే యువతపై ప్రత్యేక నిఘా ఉంటుంది.వేడుకలు అర్ధరాత్రి 1 గంటలోపు ముగించుకోవాలి. ధ్వని కాలుష్య నియంత్రణలో భాగంగా అధిక శబ్దం వచ్చే డీజే లకు అనుమతి లేదు.ప్రతి గ్రామంలో బీట్ పోలీసులు మరియు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. ప్రజలకు విజ్ఞప్తి: వేడుకలు జరుపుకునే క్రమంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు లేదా లింగాలఘణపూర్ పోలీస్ స్టేషన్ నంబర్‌కు సమాచారం అందించాలి అనీ అన్నారు.

# గులాబీ దళపతి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

**- దండిగా మహేష్ యాదవ్**



లింగాలఘణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ని నివాసం ఎర్రవల్లి నంది నగర్ లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండిగా మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ గారి ఆరోగ్య క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు మరియు మార్కెట్ కమిటీ పరిధిలోని రైతాంగ సమస్యలపై ఆయనతో చర్చించారు.ఈ సందర్భంగా దండిగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ: "తెలంగాణ జాతి పిత, అపర భగీరథుడు కేసీఆర్ ని కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ రైతాంగం పొందిన లబ్ధి సాటిలేనిది. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపాను. పార్టీ బలోపేతానికి, కేసీఆర్ గారి ఆశయాల సాధనకు నిరంతరం పనిచేస్తాను," అని పేర్కొన్నారు.

## మార్త సోమయ్య వర్ధంతి సందర్భంగా అన్నదానం



దంతాలపల్లి, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు క్రి.శే మార్త సోమయ్య 3వ వర్ధంతి సంద ర్భంగా కుటుంబ సభ్యులు మంగళవారం పెద్ద ముప్పారం గ్రామంలోని అమ్మఒడి అనాధ శరణాలయం వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి,అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఆర్ఓబి,వీధిలైట్లను పట్టించుకోని అధికారులు



కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య) : మునిసిపల్ కేంద్రంలోని ఆర్ఓబి, పలు వీధులలో వీధిలైట్లు వెలగడం లేదని వాటిని మున్సిపల్ అధికారులు పట్టించు కోవడంలేదని మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఓబి, వీధి లైట్లను సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సి పాలిటీగా ఏర్పడినప్పటికి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఆర్ఓబి పై లైట్లు వెలగకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతు న్నాయని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విలీన గ్రామాలలో వీధిలైట్లు లేక గ్రామాలు కారు చీకట్లో కమ్ముకొని ఉంటున్నాయని అన్నారు. రాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాత్రి వేళలో వీధుల వెంట విష పురుగులు సంచరిస్తుంటే ప్రజలు జంకుతున్నారని అన్నారు. ప్రయాణికుల, ప్రజల ప్రాణాలు అంటే మున్సిపాలి అధికారులకు లెక్క లేదా..? అని ఆయన ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వందల కోట్లు కేటాయించామని ప్రభుత్వం లెక్కలు చెప్తుంటే, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు.సంత లో ఏర్పాటు చేసిన లైట్లు సంత లేని రోజులలో కూడా వెలగడం వలన ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. సంతకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రయాణికుల, ప్రజల సౌకర్యార్థం ఆర్ఓబి, వీధిలైట్లకు ఇవ్వడం లేదని విమర్శించారు.ఇకనైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే ఆర్ఓబి, మున్సిపాలిటీ వీలిన గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,ఆర్ఓబి వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మంద భాస్కర్ డిమాండ్ చేశారు.

# వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు






## - స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

శాయంపేట, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి, శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాలలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లను అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త రాజ్ కుమార్ లు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రాజకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ నెలకు రెండు చొప్పున ఒక సంవత్సరంలో 24 ఏకాదశిలు వస్తాయని అందులో అత్యంత ముఖ్యమైనది వైకుంఠ ఏకాదశి అని తెలిపారు.ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశి లతో సమానమని అందుకోసమే ఈ పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ బాసని సూర్య ప్రకాష్, శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల బిక్షపతి, చిందం రవి,వినుకొండ శంకరాచారి, అయ్యప్ప స్వాములు కందగట్ల రమేష్, సామల నాగరాజు,వనం విశాల్,నామని శివ,కొత్తపెల్లి రవీందర్, భాషని బాలకృష్ణ, మామిడి రాజు,మార్త సుమన్, గట్టు కిషన్,సురేష్,,గన్ను వేణు, కాంబత్తుల ప్రకాష్, బెరుగు రాజు, సామల శంకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధిలో అరుదైన ప్రాణాపాయ లివర్ సమస్యకు

# మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో విజయవంతమైన చికిత్స



వరంగల్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్యులు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న 16 ఏళ్ల బాలుడిలో ఏర్పడిన అత్యంత అరుదైన, ప్రాణాపాయకరమైన ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అనే లివర్ సమస్యను విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. రోగి ఆసుపత్రికి చేరుకునే సమయానికి తీవ్రమైన జ్వరం, అధిక బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన పసుపు (జాండిస్), కాలేయం -ప్లీహాల అసాధారణంగా పెరగడం వంటి తీవ్రమైన లక్షణాలతో అత్యంత సంక్షోభ స్థితిలో ఉన్నాడు. ప్రాథమిక పరీక్షల్లో తీవ్రమైన రక్తహీనత, కాలేయ పనితీరులో లోపం, బహు అవయవాలపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు.సమగ్ర వైద్య పరీక్షలు , వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో చేసిన పరిశీలన అనంతరం, సికిల్ సెల్ వ్యాధిలో అరుదుగా కనిపించే ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అని నిర్ధారణ చేశారు. ఈ పరిస్థితిలో వంకరగా మారిన ఎర్ర రక్తకణాలు కాలేయంలో చిక్కుకుపోయి, కాలేయం అకస్మాత్తుగా పెద్దదవడం, హీమోగ్లోబిన్ స్థాయి వేగంగా పడిపోవడం వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తుతాయి.ఈ అత్యంత క్లిష్టమైన కేసును డాక్టర్ వెంకటేశ్వర రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ నేతృత్వంలో, క్రిటికల్ కేర్, హీమటాలజీ , ఇంటర్నల్ మెడిసిన్ విభాగాల వైద్య బృందాల సమిష్టి సహకారంతో సమర్థవంతంగా నిర్వహించారు. సమయోచితమైన చికిత్స, నిరంత ర పర్యవేక్షణ, ఆధునిక వైద్య సదుపాయాల ద్వారా రోగి పరిస్థితి క్రమంగా మెరుగుపడి ప్రస్తుతం ఆరోగ్యంగా కోరుకుంటున్నాట్లు డాక్టర్లు తెలిపారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

### – టీఆర్పీఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్



శాయంపేట,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా గెలిచిన పద్మశాలి సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకు సాగాలని,అన్ని రంగాలలో ముందుకు నడిచి తమ సత్తా చాటాలని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలలో కూడా అవకాశమున్నచోట పద్మశాలి కులస్తులు పోటీచేసి విజయం సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, కందగట్ల ప్రకాష్, కోశాధికారి రంగు శ్రీధర్, నాయకులు జలంధర్, మాచర్ల రవి, వావిలాల రాజేందర్, బాసని లక్ష్మీనారాయణ, సదాశివుడు, గుండా రమేష్, దాసరి కుమారస్వామి, వెంకటేశ్వర్లు, బడుగు రవీందర్, అశోక్, భానుప్రకాష్, పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఇనుగుర్తి వాసి



ఇనుగుర్తి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): జనవరి 16 నుండి 19 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జరగబోయే జాతీయస్థాయి జిమ్నాస్టిక్ 11 సంవత్సరాల విభాగంలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బెల్లం కవిత సతీష్ ల కుమార్తె బెల్లం నిహాన పటేల్ (వేధ గాయత్రి) ఎంపికైనట్లు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం స్పోర్ట్స్ హాస్టల్ కోచ్ నరేంద్ దేవిక ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో డీజే నిషేధం

### – ఎస్సై వి గోవర్ధన్



నల్లబెల్లి, డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య, నూతన సంవత్సర వేడుకల్లో డీజే నిషేధమని ఎస్సై బి గోవర్ధన్ అన్నారు. మంగళవారం ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలందరికీ ముందుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. హెూటల్స్ మరియు నల్లబెల్లి కి వచ్చే ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు, అశ్లీల కార్యక్రమాలు జరగకుండా ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పోలీస్ వారి పర్మిషన్ లేకుండా డీజే సౌండ్స్ గాని ఫైర్ క్యాంప్స్ గాని నిర్వహిస్తే వారిపై కఠిన చర్య తీసుకుంటామని తెలిపారు. మందు తాగి రోడ్లమీద రేస్ డ్రైవింగ్ , ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే వాళ్లపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి మీ ఇంట్లోనే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకోవాన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన సర్పంచ్



నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) కళ్యాణలక్ష్మిపథకం పేదింటి ఆడపిల్లకు అండగా ఉంటుందనిసర్పంచ్ సంధ్యరమేష్ అన్నారు. మంగళవారంమండలంలోని నైనాల గ్రామంలో కల్యాణ లక్ష్మి పథకంతో నలుగురు లబ్ధిదారులకు గ్రామ ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలిసి సర్పంచ్ యాసం సంధ్య రమేష్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆకుల రజిత, శివంగుల నాగమణి, దాసరి పద్మ, ఆకుల రాజమ్మ వార్డ్ సభ్యులుయాసంవెంకటేశ్వర్లు,ఆకుల వెంకటేష్, బొడ్డు విజయ కుమార్, ఏర్పుల శృతిసురేష్, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,మాజీ చైర్మన్ ఆవుల సాయిమల్లు, పంచాయతీ కార్యదర్శి అశోక్, మురళి,కారోబార్ యకాలు,యాదవ సొసైటీ అధ్యక్షులుఆకుల మల్లేష్, కార్యదర్శి సాయిమల్లు, సిబ్బంది వెంకటమ్మ, మురళి పాల్గొన్నారు.

# ప్రతి రైతుకి యూరియా అందిస్తాం

- రైతులు యూరియాపై వదంతులు నమ్మద్దు
- అందుబాటులో సాగుకు సరిపడా యూరియా స్టాక్
- జిల్లాలో 5000 టన్నుల బఫర్ స్టాక్
- నూతన యాప్ ద్వారా యూరియా సరఫరా సులభతరం
- పారదర్శకత,రైతుల సౌలభ్యం కోసమే యాప్
- అదనంగా యూరియా సరుఫరా కేంద్రాల ఏర్పాటు
- జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల,డీసీఓ వెంకటేశ్వర్లు



మరిపెడ,డిసెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): యూరియ సరఫరా లేదని వస్తున్న వదంతులను రైతులు నమ్మవద్దని,జిల్లాలో సాగుకు సరిపడ ఉండటంతో పాటుగా బఫర్ స్టాక్ 5000వేల టన్నులు అందుబాటులో ఉంచామని రైతులు వారి పంటల సాగు సమయానుసారం సొసైటీలు, ఓడిసీఎమ్ఎస్లు,షాపుల్లో యూరియా కొనుగోలు చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల,డీసీవో వెంకటేశ్వర్లు స్పంష్టం చేశారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మరిపెడ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని యూరియ నిల్వలపై,నూతన యాప్ పై స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దని, అనవసపు పుకార్లు నమ్మి కేంద్రాలకు పరుగులు పెట్టొద్దన్నారు.ఇప్పటికే మరిపెడ మండలానికి ఇప్పటి వరకు 1500మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని,ఇంకా రైతులకు సరిపడా సరఫరా చేస్తున్నామన్నారు.ఈ ఏడాది అక్టోబర్ నుంచి మార్చ్ వరకు 16650 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు.జిల్లాలో 2679 మెట్రిక్ టన్నుల యూరియా అన్ని సేల్ పాయింట్లు ఏసిఎస్,హాక,ప్రైవేట్ డీలర్లు,ఓడిసిఎంఎస్ 58650 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అదే విధంగా మార్క్ఫెడ్ లో బఫర్ 5వేల మెట్రిక్ టన్నుల ఏరియా ఉందన్నారు.33 ప్రాథమిక వ్యవసాయ సంఘాలు ఉండగా కలెక్టర్ చొరవతో 49 కేంద్రాలుగా ఏర్పాటు చేశామని,గతంలో ఒక సెంటర్ ఉండగా మరిపెడలో ఇప్పుడు నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశామని,యూరియా సమస్య లేదు రైతులే పంటలకు యూరియాను సకాలంలో అందిస్తామన్నారు.ప్రస్తుతం మండల వ్యాప్తంగా 210 మెట్రిక్ టన్నుల అన్ని షాపులలో అందుబాటులో ఉందన్నారు.యాప్ ద్వారా పారదర్శకంగా యూరియా సరఫరా...రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యాప్ రూపొందించారని,యాప్ ద్వారా ఇంటి వద్దే యూరియా బుక్ చేసుకుని సమయానికి వెళ్లి యూరియా కొనుగోలు చేయొచ్చన్నారు.యాప్ లో రైతుకు,కౌలు రైతుకు, పట్టాలు రికార్డ్ కాని రైతులకు సైతం ఆప్షన్లు అందుబాటులో ఉంటాయని,పంట విస్తీర్ణాన్ని అనుసరించి సరిపడ యూరియా రైతుకు అందిస్తామన్నారు.యాప్ పై ఎటువంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని,యాప్ గురించి వివరించేందుకు వలంటీర్లను,గ్రామ సెక్రటరీలు,ఏఈవోలు, కారోబార్లు అందుబాటులో ఉంటారన్నారు.యాప్ ప్లేస్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని,యాప్ ద్వారా యూరియా నిల్వలు, షాపుల,సొసైటీల నిల్వలు రైతులకు స్పష్టంగా తెలుస్తా యన్నారు.సాధారణ మొబైల్ ఫోన్లు ఉన్నవారు గ్రామంలోని యువతను గానీ, అధికారులను గానీ సంప్రదించి ఓటిపీ ద్వారా నమోదు చేసుకుని యూరియా పొందవచ్చన్నారు. కౌలు రైతులు పట్టాదారు సెల్ నెంబరుకు వచ్చిన ఓటిపీ ద్వారా యూరియా పొందవచ్చన్నారు. ఒకసారి యూరియా పొందాకా 15రోజుల అనంతరం మరోమారు తీసుకునేలా యాప్ రూపొందించటం జరిగిందన్నారు.యాప్ ద్వారా బ్లాక్ మార్కెట్ వ్యవస్థకు చెక్ పడుతుందన్నారు.ఈ సమావేశంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్,ఏడీఏ విజయ చంద్ర,ఏవో వీరాసింగ్,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,డీటీ సుచిత్ర,ఆర్ఐ శరత్ చంద్ర,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో దళితులను చిన్న చూపు చూడవద్దు

## - డిప్యూటీ తహసిల్దార్ గూడూరు రజిని

చెన్నారావుపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లోని దళితులను చిన్నచూపు చూడవద్దని డిప్యూటీ తహసిల్దార్ గూడూరు రజిని అన్నారు. మంగళవారం మండలంలోని ఖాదర్ పేట గ్రామంలోని ఎస్సీ కాలనిలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. చిన్న చూపు చూసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహెందెర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ భద్రయ్య, ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, అదనపు గిర్దావర్ మమత, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ సంపత్‌కు ఘన సన్మానం



నల్లబెల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట్ మేజరు గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ మద్దతుతో మెజారిటీతో సర్పంచ్ గా గెలిచిన వివో ఏ సంపత్ ను మంగళవారం మండల వివో ఏ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పోలీస్‌స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

## - ఏసిపి రవీందర్ రెడ్డి





చెన్నారావుపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, గదులు, చుట్టూ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను వారి వద్ద నుండి వెంటనే తీసుకొని కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు విధుల పట్ల అలసత్వం వహించకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందించాలన్నారు. కేసులు పెండింగ్ లో లేకుండా ఎప్పటి కేసులు అప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించాలన్నారు. డయల్ 100 కు ఫోన్ రాగానే పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి వీలైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రాజ్యాంగ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

- అంటరానితనం పాటించడం నేరం
- దళితులు ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలి
- వెంటనే వాటిని పరిష్కరిస్తాం!
- తహసిల్దారు ఎన్. జగన్మోహన్ రెడ్డి,
- సీఐ ఆర్. సంతోష్, ఎంపిడిఓ యమ్ .శ్రీనివాస్ రెడ్డి
- ఎస్సీ ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వద్దు
- సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా చూడాలి
- ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



ఆత్మకూరు డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి యుండి చట్టాల పట్ల గౌరవంతో సాటి వ్యక్తులపై సోదర భావాన్ని పెంపొందించుకోవాలని తహాశీల్దారు ఎన్. జగన్మోహన్ రెడ్డి,సిఐ ఆర్. సంతోష్, ఎంపీడీవో యమ్ .శ్రీనివాస్ రెడ్డి సూచించారు.మంగళవారం మండలంలోని కామారం గ్రామంలో సర్పంచ్ తోట వరలక్ష్మి కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ దళితుల పట్ల అంటరానితనాన్ని ప్రదర్శించడం నేరమని, దళితులు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని ఎస్సీ,ఎస్టీ నిధులు దారి మళ్లకుండా, దళితవాడలలోనే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హారిక, పిహెచ్ సి సూపర్వైజర్ కందకట్ల సంపత్, ఉపసర్పంచ్ ఎలగొండ రాజు తో పాటు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గోన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరగాలి

## - ఎస్ఐ చింత రాజు

## కొడకండ్ల మండలం

కొడకండ్ల,డిసెంబర్30మేజర్ న్యూస్ సూర్య : కొడకండ్ల మండలం చింత రాజు ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పలు సూచనలు చేశారు. డీజేలకు నిషేధం డిసెంబర్ 31న జిల్లాలో డీజేలు నిషేధించబడ్డాయి.నిబంధనలను ఉల్లంఘిస్తే పరికరాలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తారు.మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం మద్యం సేవించి వాహనం నడపడం నేరం.వేగంగా నడిపితే కేసులు నమోదు చేసి జైలుశిక్ష విధిస్తారు. ఆస్తుల ధ్వంసం, మహిళలపై అసభ్య ప్రవర్తనకు కఠిన చర్యలు ఇళ్లపై రాళ్లు విసిరినవారిపై, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలను ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ నిషేధం బైక్ రేసింగ్ లేదా ముగ్గురు కలిసి ప్రయాణించిన వారిపై కేసులు నమోదు చేస్తారు. మాదక ద్రవ్యాలు, నిషేధిత మద్యం విక్రయాలపై చర్యలు గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలి.మైనర్లకు మద్యం అమ్మకాలు చేయరాదు.ప్రభుత్వ ప్రాంగణాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తారు.మైనర్లు వాహనాలు నడిపితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తారు. ప్రజల సహకారం అవసరం పై నిబంధనల ఉల్లంఘన కనిపించిన వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని సూచించారు.





# నూతన సర్పంచిని సన్మానించిన చిత్ర కళాకారులు



బచ్చన్నపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల చిత్ర కళాకారులు నూతన సర్పంచ్ అల్వాల నర్సింగరావును, వార్డు మెంబర్ కర్రె ప్రశాంతు ను శాలువలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు. ఆర్టిస్టులకు మండల కేంద్రంలో ఒక భవనం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగాఅజంతా. ఆర్ట్స్ చందు,నవీన్ ఆర్ట్స్ అల్వాల నవీన్,సూర్యఆర్ట్స్సురేష్ ఆర్కె ఆర్ట్స్,సాయి ఆర్ట్స్ సాయి, పాల్గొన్నారు.

# ఏల సుందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్ఐలకు సత్కారం

## - ఉపసర్పంచ్ నర్ర కొమలత సోమశేఖర్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు







దేవరుప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల ఎమ్మార్వో మహమ్మద్ అస్పక్యూ అహ్మద్, ఎంపీడీవో మేనక పౌడేల్, ఎస్ఐ సృజన్ కుమార్ లను మంగళవారం వారి కార్యాలయాలలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో వేరువేరుగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించిన దేవరుప్పుల గ్రామ ఉప సర్పంచ్ నర్ర కోమలత సోమశేఖర్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నర్ర కోమలత సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించేందుకు తమ వంతు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డిరాజుల రమేష్ కారుపోతుల సందీప్ లొడంగి మంజుల చింత మల్లయ్య ధారావత్ బలరాం బీఆర్ఎస్ నాయకులు భాషిపాక యాదగిరి ఉప్పుల సంజీవ్ దూలం నరేష్ తదితరులు పాల్గొన్నారు.